జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 16 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 5



## జిల్లాలో రైన్ వాటర్ ప్రాజెక్ట్, స్టూడియో పంచతంత్ర బృందాల విస్తృత పర్యటన




**భద్రాద్రి కొత్తగూడెం (కలెక్టరేట్), డిసెంబర్15 (ప్రజాజ్యోతి):** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చొరవతో రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం మరియు స్టూడియో పంచతంత్ర బృందం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా బృందాలు ముందుగా కిన్నెరసాని అభయారణ్యం ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సభ్యులకు కిన్నెరసాని లో ప్రత్యేకతల గురించి పర్యాటక రంగం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు మరియు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ లో బోటు లో ప్రయాణించి ఆనంద ద్వీపంను సందర్శించారు. డ్రోన్ కెమెరా ద్వారా కిన్నెరసాని అభయారణ్యం అందాలను బృంద సభ్యులు వీక్షించారు. జింకల పార్కు, ప్రాజెక్ట్, బాతుల పార్క్ ను పరిశీలించారు, అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ కేటీపీఎస్ కుడి కాలువలో పుట్టి ప్రయాణం ను ప్రారంభించారు, అనంతరం భద్రాచలం సీతా రామచంద్రస్వామి వారి దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు, తదుపరి గోదావరి ఘాట్ ను సందర్శించారు, అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్నటువంటి గిరిజన మ్యూజియం ను సభ్యులు సందర్శించారు, ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజనులు ఉపయోగించే వస్తువులు మరియు గిరిజనుల

మిగతా 2 లో...

## భద్రాద్రి ఆలయంలో వైభవంగా కృత్తికా దీపోత్సవం



**భద్రాచలం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కృత్తికా దీపోత్సవాన్ని ఆదివారం ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు పవిత్ర గోదావరి నుంచి తీసుకువచ్చిన జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కృత్తికా దీపోత్సవం సందర్భంగా సాయంత్రం రామాలయం పోలీసుశాఖ ఆధ్వర్యంలో చొక్కాసుర దహనం నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, దీపోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్దసంఖ్యలో వీక్షించి పునీతులయ్యారు కార్తీకమాసం ముగిసిన తర్వాత ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు నిర్వహించడం అనవాయితీగా ఉందని ఆలయ పండితులు చెబుతున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, పోలీసు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



2 లో..

# మమ్ములను ఆపేదెవడూ...

◆ అశ్వాపురం, ప్రజాజ్యోతి

# ఇసుకాసుల దందా...

**ఏకమైన ఇసుక అక్రమార్కులు**

**అధికారుల కనుసన్నలలో ఇసుకాసురుల దందా**

చింతిరియాల గోదావరి నుంచి దర్జాగా ఇసుక దందా అనుమతుల ముసుగులో హవా చింతిరియాల గోదావరి నుంచి ట్రాక్టర్స్ ద్వారా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చూసి చూడునట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకసురులు రాత్రి పగలు లేకుండా స్వేచ్ఛగా ఇసుక దందా చేస్తున్నారు. ఈ దందా ఇంత స్వేచ్ఛగా నడుస్తుంది అంటే దీని వెనకాల బడా బాబులు చేతులు కూడా ఉన్నాయని తెలుస్తుంది.



# ప్రమాదాలకు నిలయం... ఆ చౌరస్తా...

-నిత్యం ప్రమాదాలు జరుగుతున్న వైనం

-ప్రధాన రహదారికి పలు ప్రాంతాల నుండి మార్గాలు ఉండటమే కారణమా

-స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో స్పీడ్ తగ్గడం లేదా

-పాలకులు జర స్పందించరూ

**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:** సాధారణంగా ప్రధాన రహదారిపై ప్రమాదాలు జరుగుతుంటే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం సహజమే. కానీ ఇల్లందులోని ప్రధాన రహదారిలోని బుగ్గ వాగు సమీపంలోని చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారిందనే చెప్పొచ్చు. ఆ చౌరస్తాలో ప్రతిరోజు నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. 4వ వార్డులోని రెండు బస్తీలు, గాంధీ చౌక్ నుండి వచ్చే రహదారులు ఈ ప్రధాన రహదారికే అనుసంధానం

మిగతా 2 లో...

## దమ్మపేట లో ఎమ్మెల్యే జారే విస్తృత పర్యటన



**దమ్మపేట, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ముందుగా సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండరామాలయం శంకుస్థాపన

మిగతా 2 లో...

# ప్రమాదాలకు నిలయం... ఆ చౌరస్తా



(మొదటి పేజీ తరువాయి... )

కావడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతోనే ప్రమాదాలు తగ్గడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. నిత్యం పాలకులు ఇదే చౌరస్తా మీదుగానే సంచరిస్తున్నప్పటికీ వారికి ప్రమాదాలు జరుగుతున్న సంఘటనలు తెలియడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నిత్యం జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఆ చౌరస్తాకు వచ్చే ప్రాంతాలతో పాటు ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# దమ్మపేట లో ఎమ్మెల్యే జారే విస్తృత పర్యటన. ...





(మొదటి పేజీ తరువాయి... )

కార్యక్రమానికి ఆలయ కమీటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నాచారం,తొట్టిపంపు,తాటి మల్లమ్మ గుంపు,జమేదార్ బంజర్ గ్రామాలలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు.అదే క్రమం లో గత కొంతకాలం గా అనారోగ్యం తో బాధపడుతూ మరణించిన తాటి మల్లమ్మ గుంపు గ్రామస్థుడైన తాటి కన్నారావు కుటుంబాన్ని పరామర్శించి,సానుభూతి ప్రకటించారు.జమేదార్ బంజర్ గ్రామంలో సుమారు 10లక్షల ఎఫ్ ఎఫ్ సీ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అదే గ్రామ నివాసితుడైన కారం రామ్ లక్ష్మణ్ కీడ్నీ సమస్యతో బాధపడుతుంటే ,ఆయనను పరామర్శించిన జారే మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మండల నాయకులు రావు గంగాధర్ రావు, పర్వతనేని ప్రసాద్, చామర్తి గోపీ శాస్త్రీ, చిన్నంశెట్టి యుగంధర్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, సంగసాని శ్రీధర్,మాజీ సర్పంచ్ కుంజా సూరిబాబు, సోయం రామారావు, సిడిపివో హేమసత్య,అంగన్వాడీ సూపర్వైజర్ లు సత్యవతి,సాలమ్మ,టీచర్లు రాజ్యలక్ష్మి, లక్ష్మీ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైన్ వాటర్ ప్రాజెక్ట్ , స్టూడియో పంచతంత్ర బృందాల విస్తృత పర్యటన





(మొదటి పేజీ తరువాయి... )

ప్రత్యేక వంటకాల గురించి బృందాలకు కలెక్టర్ వివరించారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల రామాలయం మరియు నార చీరల ప్రాంతం సందర్శించి అక్కడి స్థల పురాణం మరియు ప్రత్యేకతలను అధికారులను అడిగి తెలుసుకున్నారు,అనంతరం బుజ్జి గుప్ప నారాయణరావుపేట గ్రామంలో బృంద సభ్యులు పర్యటించారు,అక్కడ పాతకాలం ఇళ్లను పరిశీలించి,కోయ భాష,గిరిజన సాంస్కృతి,కొమ్ము డాన్స్ మరియు వెదురుతో చేసిన కళాకృతుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు,నారాయణరావుపేటలో పర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా పర్యాటకులు గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకునేందుకు వీలుగా పర్యాటకులు బస చేయడానికి వెదురుతో నిర్మిస్తున్నటు వంటి ఇళ్లను మరియు కోయ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచేలా చేపడుతున్న నిర్మాణాల గురించి బృంద సభ్యులకు అధికారులు వివరించారు,స్థానిక గిరిజనులతో ముచ్చటించి పర్యాటకరంగా తమ గ్రామం ఎలా అభివృద్ధి చేసుకోవాలో పలు సూచనలు చేశారు,ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మమ్ములను ఆపేదేవడూ...

# ఇసుకాసురుల దందా

అశ్వాపురం, డిసెంబర్ 15 ప్రజాజ్యోతి

మండల పరిధిలోని చింతిరియాల గోదావరి నుంచి దర్జాగా ఇసుక దందా అనుమతుల ముసుగులో హవా చింతిరియాల గోదావరి నుంచి ట్రాక్టర్స్ ద్వారా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు చూసి చూడునట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకసురులు రాత్రి పగలు లేకుండా స్వేచ్ఛగా ఇసుక దందా చేస్తున్నారు. ఈ దందా ఇంత స్వేచ్ఛగా నడుస్తుంది అంటే దీని వెనకాల బడా బాబులు చేతులు కూడా ఉన్నాయని తెలుస్తుంది. దీనిపై రెవెన్యూ, మైనింగ్ అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. పద్ధతి లేకుండా ఇష్టం వచ్చినట్టు ఇసుకను తోడి తరలిస్తుంటే భూగర్భజల నీటిమట్టం తగ్గే అవకాశాలు ఉన్నాయి. గోదావరి నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను ఒకచోటకు తరలించి అక్కడనుంచి లారీల ద్వారా బయట ప్రాంతాలకు అమ్ముకుంటున్నారని సమాచారం. ఈ ప్రక్రియలో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులకు ముడుపులు మూడుతున్నాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.అక్రమ



రవాణా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకున్నప్పటికీ ఇక్కడ కొద్ది మంది అధికారులు తప్పిదాల వల్ల వాల్టా చట్టానికి తూట్లు పడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అడపాదడపా ఫిర్యాదులతో ఒకటి రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా అధికారులు గట్టిగా చర్యలు తీసుకుంటేనే ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టే అవకాశాలు ఉన్నాయని పలువురు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణాకు ముగింపు ఇస్తారని కోరుకుంటున్న మండల ప్రజలు.

# వివిధ పార్టీల నుంచి జనసేనలో చేరిక

ములకలపల్లి, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:

మండలంలోని వివిధ పార్టీల నుంచి పలువురు జనసేన లో చేరారు. మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం మండల జనసేన కార్యాలయంలో తాటికొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో బీఎస్పీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి గద్దల రవి తోపాటు భగత్ సింగ్ నగర్ కు చెందిన తాళ్ల రఘు, సీతారాంపురం పంచాయితీ సుబ్బనపల్లి కి చెందిన బండి నరేష్‌లు జనసేన కండవ కప్పుకోని పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు నాయకత్వం లో పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షణీయమైన పార్టీలో చేరామన్నారు. మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, ఆధ్వర్యంలో నిర్వహించే , సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందించే తీరు, పార్టీ కార్యక్రమాలు, క్రమశిక్షణ విధి విధానాలు ఆకర్షితులయ్యామని అన్నారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కృషిచేసి పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు గరికే రాంబాబు, మండల నాయకులు నక్కన రమేష్, బాదావత్ రవికుమార్, బొక్క వెంకటేశ్వర్లు, మచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాజుకు ప్రాణం తీసిన పైసలు పుస్తకం అందజేత

**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**



టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, సాహితీవేత్త ఎస్.రంగనాథ్ రాసిన ప్రాణం తీసిన పైసలు కథలో సంపుటిని రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్రకు ఆదివారం ఖమ్మంలో కలిసి వారికి పుస్తకాన్ని అందజేశారు. అనంతరం వద్దిరాజు రవిచంద్ర ఆ పుస్తకాన్ని పరిశీలించి ప్రాణం తీసిన పైసలు అనే పుస్తకం తనకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిదం గా ఈ పుస్తకాన్ని సింగరేణి అభివృద్ధి ప్రదాతగా భావించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అంకితం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సింగరేణి కార్మికులకు కల్పించిన హక్కులు సింగరేణి చరిత్రలో ఎవ్వరూ ఇవ్వలేదని, ఒక్క డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ హక్కు వారి చిత్త శుద్ధికి, కార్మికుల పట్ల వారికి గల ప్రేమకు తార్కాణమని తెలిపారు. సాహితీ మాధ్యమం ద్వారా సమాజ హితం కోసం రంగనాథ్ మరిన్నో రచనలు చేయాలని ఆకాంక్షించారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఆకుల గాంధీ పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని సొసైటీ కేంద్రాల్లో అమ్మి 500 బోనస్ పొందాలి

## గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వాల

**పాల్వంచ(రూరల్),డిసెంబర్15(ప్రజాజ్యోతి):**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని కారెగట్టులో ఉన్న కొనుగోలు కేంద్రాన్నీ కొత్వాల సందర్శించారు,సొసైటీ కొనుగోలు కేంద్రం ఇంఛార్జిని కొనుగోలు ప్రక్రియ విషయమై అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కొత్వాల మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిందన్నారు,రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు,రైతుల కోసం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ,రైతు బోనస్, రైతులకు ఇన్సూరెన్స్ పథకం వంటి పథకాలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు,రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు,గిరిజన గ్రామం కారెగట్టులో పర్యటించిన కొత్వాల ఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామమైన కారెగట్టులో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పర్యటించి, అక్కడి మహిళలతో, ప్రజలతో సమస్యలపై చర్చించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు యాకిరెడ్డి, వై.వెంకటేశ్వర్లు,కొదుమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయసహవాసం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**టేకులపల్లి, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

యేసుక్రీస్తు ప్రార్ధన మందిరం,ఆత్మీయసహవాసం పాస్టర్స్ ఫెలోషిప్ ఆద్వర్యంలో మండలంలోని తడికలపూడి గ్రామంలో బట్టు.దేవరాజ్ పాస్టర్ టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ బిషప్ అపోస్తలిక్ డా కే.యోహాను, సువార్త గాయకులు కుర్సం జయప్రకాష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని క్రిస్మస్ ప్రత్యేకతను పంచుకోవడం జరిగింది.విశిష్ఠ అతిథిగా విచ్చేసిన అపోస్తలిక్ బిషప్ డా.యోహాను ప్రసంగిస్తూ సెమీక్రిస్మస్ విషయాలను చెప్తూ క్రీస్తు పుట్టుకను క్రీస్తు జీవితం గూర్చి పలువిషయాలను పంచుకున్నారు.అట్లాగే దేవుణి ప్రేమను లోకానికి ప్రతి ఒక్కరూ చాటాలనీ, ప్రాముఖ్యంగా దేవుడు పాపులమై యుండగానే మన పాప పరిహారార్థమై తన అమూల్యమైన ప్రాణాన్ని మనకోసం బలిపెట్టాడనీ, అలాంటి నిజమైన ప్రేమను మనం కూడా లోకానికి చూపాలనీ, లోకంలోని ప్రతీ మనిషికి క్రీస్తు ప్రేమను చాటి చెప్పాలనీ క్రిస్మస్ అంటేనే పాపులమైన మనకొరకు పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు జన్మించిన శుభదినమనీ ఆయన అన్నారు.ఈ సెమీక్రిస్మస్ వేడుకలో సంగీతాన్ని బ్రదర్ ముప్పారపు పాల్ దినకరన్,బ్రదర్ పిడతల మనోహర్ అందించగా, పాస్టర్స్ సనప మార్క్,బ్రదర్ జాన ఆనందరావ్,జాన్ విక్టర్,ప్రేమయ్య,ప్రవీణ్ రాజ్,బల్లెం జాన్ రాజ్,రాజురాంచం దర్నాయక్,తిమోతి,శైలజ,రత్నజ్యోతి,స్వతంత్ర,బల్లెం కమలాకర్,మెండు జాన్ తదితరులు మరియు జిల్లాలోని పాస్టర్స్ ,సంఘస్తులు పాలుపంచుకున్నారు.

# అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనది-కొత్వాల

**పాల్వంచ(రూరల్),డిసెంబర్15 (ప్రజాజ్యోతి):**



నాగారంలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల,అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైనదని,కఠినమైనదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,ఆదివారం పాల్వంచ మండలం పరిధి నాగారం గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు,గురుస్వామి చౌగాని పాపారావు తోపాటు 35 మంది స్వాములు ఇరుముడులు కట్టుకొని శబరిమలై వెళ్లారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెల్లవారుఝామునే లేచి, నియమనిష్టలతో పూజలు చేసే అయ్యప్ప మలాదారుల జీవితం ధన్యమన్నారు,వారికి అయ్యప్పస్వామి సాక్షాత్కారం లభిస్తుందని కొత్వాల అన్నారు,సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోటి,జర్పుల లింగయ్య,నాగారం మాజీ సర్పంచ్ బానోత్ రాజా,మాజీ ఉప సర్పంచ్ చందు,తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం

### ★ మురుగు కాలువలు అధ్వానంగా మారాయి.

**టేకులపల్లి, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలంలోని దాసు తండ గ్రామపంచాయతీ లో మురుగు కాలువలు అధ్వానంగా మారాయి అని మండల ఎస్టీ మాజీ సెల్ చైర్మన్ ఇస్లాక్ రాజేందర్ గురించి మాట్లాడుతూ వ్యర్థాలు పేరుకుపోయి దిగువకు నీరు పారడం లేదు. ఏటా వేసవిలో పూడిక తీసి వర్షాకాలంలో మురుగు నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాల్సింది. మన దేశానికి గ్రామాలే పట్టుకోమలని చెప్పే పాలకులు అనేక సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అనే సామెత లాగా మారని ఇస్లావత్ రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. దాసుతండ గ్రామ పంచాయతీలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు విపరీతంగా పెరిగి రాత్రి సమయాలలో ఇళ్లలో ప్రవేశించి నిద్రపోనికుండా చేస్తున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దానివలన మలేరియా డెంగ్యూ కలరా అనేక వ్యాధుల బారిన పడుతున్నామని వారు వాపోయారు. పారిశుద్ధ లోపం గురించి గ్రామాల మురికి కాలువలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని అధికారులు ప్రజలకు అందుబాటులో లేరని తెలిపారు. ఇకనైనా కళ్ళు తెరిచి మా యొక్క గ్రామపంచాయతీకి తగు న్యాయం చేయాలని ఇస్లావత్ రాజేంద్ర కోరారు.

## ఈనెల 17న ఇంటి నెంబర్లకై ప్రత్యేక మేళా

**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**



ఈ నెల 17న మిషన్ భగీరథ ట్యాంకు వద్ద కొత్త ఇంటి నెంబర్ల కోసం ప్రత్యేక మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తమ వార్డు లో ఎన్నో సంవత్సరాల నుండి ఆగిచాలామందికి ఇంటి నెంబర్లు కేటాయించలేదని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వెంటనే వారు స్పందించి 13వ వార్డులో ఉన్నటువంటి గృహాలకు ఇంటి నెంబర్లు ఈ నెల 17న ప్రత్యేక మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారన్నారు. ఇంటి నెంబర్లు లేని వారందరూ సంబంధిత డాక్యుమెంట్లతో ఇక్కడే దరఖాస్తు చేసు కోవాలని, ఇంటి పన్నులు చెల్లింపులలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల మా దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## 37 ఏళ్ల పోరాటం ఫలించింది

### రైల్వేలైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు



**లక్ష్మీదేవి పల్లి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:**

భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వేలైన్ మంజూరు ప్రజల పోరాటానికి దక్కిన ప్రతిఫలమని రైల్వేలైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు అన్నారు. రైల్వేలైన్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 37 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందని తెలిపారు. 37 ఏళ్ల పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేస్తూ రూ 2155 కోట్లు శాంక్షన్ అయ్యాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కొత్తగూడెం రైల్వే స్టేషన్ జంక్షన్ గా మారనుందని సూచించారు. రైల్వే లైన్ శాంక్షన్ కావడానికి అఖిలపక్షం ముఖ్యపాత్ర పోషించిందని తెలిపారు. రానున్న మూడు సంవత్సరాలలో పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ రైలుమార్గం ద్వారా ఖమ్మం, కొత్తగూడెం, పశ్చిమగోదావరి జిల్లా గిరిజన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే యాత్రికులకు కూడా సులభతరం అవుతుందన్నారు. కొవ్వూరు రైల్వే లైన్ కోసం పోరాడిన ప్రతి ఒక్క నాయకులకి కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఈశ్వరయ్య, జమాతి ఇస్లామిక్ హింద్ అబ్దుల్ బషీద్, గిరిజన యువ నాయకుడు పవన్ కళ్యాణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ ఉండాలి




**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ ఉండాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ప్రత్యేక కార్యచరణ రూపొందినట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ లు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొదటిగా 12, 13 వార్డులలో ఇంటి నెంబర్ ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 17న ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ట్యాంకు నందు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అర్హులైన ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులై ఇంటి నెంబర్ లేని వారు తమ తమ డాక్యుమెంట్స్ అన్నీ తమ దగ్గర పెట్టుకొని మీ వార్డులో క్యాంపు ఏర్పాటు చేసినప్పుడు ఇంటి నెంబర్ కోసం అప్లై చేసిన వెంటనే ఇంటి నెంబరు కేటాయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఇల్లందు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసువాలని కోరారు.

## వర్క్ షాప్ లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం



**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వర్క్ షాప్ లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత, సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియా భవిష్యత్తు, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడంపై మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశంలో వివరించడం జరిగిందన్నారు. యంత్రాల పని గంటలు పెంచాలని, సంస్థపై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, ఎలాంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజియం (ఐ.డి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (పర్సనల్) జీవీ. మోహన్ రావు, డిజియం (ఇ అండ్ యం) నాగరాజు నాయక్, ఎస్ఇ వీరు నాయక్, గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## కోటి గోటి తలంబ్రాల వరిధాన్యానికి పూజలు



**భద్రాచలం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

భూపాలపల్లి జిల్లా చేస్పూర్ గ్రామానికి చెందిన రామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులు భద్రాచలం చేరుకుని శ్రీసీతారాముల కల్యాణానికి సమర్పించే కోటి గోటి తలంబ్రాల వరిధాన్యానికి పూజలు చేయించారు. అనంతరం వీటిని రాష్ట్రవ్యాప్తంగా భక్తులకు పంపిణీ చేసి గోటితో వలిచిన కోటి తలంబ్రాలను సిద్ధం చేయనున్నట్లు రామదాసు భక్తమండలి నిర్వాహకులు, భక్తులు తెలిపారు.

# చట్టాల పట్ల అవగాహన ఉండాలి



**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

చట్టాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు జగదాంబ సెంటర్ లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డీఎస్పీ సార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలన్నారు. కొత్త చట్టాలపై వాహనదారులకు అవగాహన కలిగి ఉండాలని, సరైన పత్రాలతో వాహనాలు వినియోగించుకోవాలని సూచించారు. డిసెంబర్ నెలలో కొత్త సంవత్సరం వేడుకలలో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, అట్టి పరిస్థితులు లేకుండా వాహనదారులంతా జాగ్రత్త వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్త పాటిస్తూ ప్రమాదాల నివారణలో బాధ్యత వహించాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు, సైబర్ నేరాల పైన అవగాహన సైతం ఉండాలని కోరారు. షీ టీమ్స్, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపై పటిష్టంగా పని చేస్తున్నామని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటియం కార్డ్, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని సూచించారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు పిర్యాదు చేయాలని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని, మొబైల్ యాప్ లలో వచ్చే అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లి తండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సేవా అధ్యక్షురాలు



**ఇల్లందు, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్ అషోషియేషన్ (సేవా) అధ్యక్షురాలిగా ఆదివారం వీసం రమ బాధ్యతలు స్వీకరించారు. 24 ఏరియాలోని వైసిఓఎ క్లబ్ లో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి ట్రైనర్స్, సేవా సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ జెకె ఓసి ప్రభావిత గ్రామా మహిళలు, పురుషులకు సింగరేణి సేవాసమితి ద్వారా స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ రకాల వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ యొక్క శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందేలా కార్యాచరణ రూపొందిచుకోవాలని సేవా ట్రైనీస్ ను కోరారు. అదేవిధంగా సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 17న నిర్వహించబోయే వెల్ బేబీ షో కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన 18న స్థానిక సిఈఆర్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, సేవాసమితి సమన్వయ అధికారి కె. సాయిస్వరూప్, సేవాసమితి కోఆర్డినేటర్ కోట సాంబయ్య, సేవా సభ్యులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆలయంలో వైభవంగా కృత్తికా దీపోత్సవం



**భద్రాచలం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కృత్తికా దీపోత్సవాన్ని ఆదివారం ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు పవిత్ర గోదావరి నుంచి తీసుకువచ్చిన జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కృత్తికా దీపోత్సవం సందర్భంగా సాయంత్రం రామాలయం పోలీసుశాఖ ఆధ్వర్యంలో చొక్కాసుర దహనం నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట, దీపోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు పెద్దసంఖ్యలో వీక్షించి పునీతులయ్యారు కార్తీకమాసం ముగిసిన తర్వాత ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలు నిర్వహించడం అనవాయితీగా ఉందని ఆలయ పండితులు చెబుతున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, పోలీసు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజమెత్తిన సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు - భద్రు నాయక్



**పాల్వంచ, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):**

ఏజెన్సీ ప్రాంతంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి! రైతులకు మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్. గిరిజన రైతుల రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేసి ఆదుకోవాలి. ఏజెన్సీ ప్రాంతం గిరిజన/గిరిజనేతర రైతులకు రైతు భరోసా కల్పించాలి. 1 / 70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి గిరిజన హక్కులను కాపాడాలి. ఏజెన్సీ ప్రాంతంలో 1970 సంవత్సరం కంటే ముందు నుంచి కాస్తు లో ఉన్న గిరిజనేతర రైతులకు పట్టాలు ఇవ్వాలి. గిరిజనేతర రైతులకు పట్టాలు ఇచ్చే విషయమై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి. ధ్వజమెత్తిన సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, రాములు నాయక్, సంపత్ మహేందర్ ఫుల్ సింగ్, వీరేందర్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

## దత్త జయంతి కి హాజరైన భక్తులు అభిషేకాలతో కిటకిటలాడిన మందిరం

**జూలూరుపాడు, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

జూలూరుపాడు మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరంలో ఆదివారం దత్తాత్రేయుని జయంతి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ పూజారి శ్రీరామచంద్రమూర్తి పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు తెల్లవారి నుండి అభిషేకాల్లో పాల్గొన్నారు .బాబా నామస్మరణతోలతో మందిరం మారిమోగింది. అనంతరం పూజారి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. బాబా ఆలయ కమిటీ పూజా కార్యక్రమాలు జరిపించేందుకు సిద్ధం చేశారు.



## అన్నదానానికి వితరణ



**భద్రాచలం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి ఏపీలోని ఏలూరుకు చెందిన ఎలమర్తి రామకృష్ణ రూ.1.20లక్షలు వితరణగా అందజేశారు. ఈ వితరణను ఆలయ అధికారులకు అందించగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూని ట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



**ములకలపల్లి, డిసెంబర్ 15, ప్రజాజ్యోతి:**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అత్యం రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఓబులశెట్టి ప్రభాకర్, ములకలపల్లి పట్టణ అధ్యక్షులు పద్యం నరసింహారావు, వందనపు సుబ్రహ్మణ్యం, కొదుమూరి నరసింహారావు, చిట్లూరి సత్యనారాయణ, చారుగుండ్ల శ్రీనివాస్, పైడిమర్రి వెంకన్న, చారుగుండ్ల వెంకటరమణ, చిరునామాల శ్రీనివాసరావు, గంగిశెట్టి కామేశ్వరరావు, పుల్లూరు వేణుగోపాల్, అత్యం వరప్రసాద్ మండల యువజన సంఘం అధ్యక్షులు అత్యం మణికంఠ సాయి, పాల్గొన్నారు.